రంజీట్రోఫీ జట్టుకు ఎంపికవడం హర్షనీయం

మహబూబ్‌నగర్‌టౌన్, ఫిబ్రవరి 22: రంజీ ట్రోఫీ జట్టుకు జిల్లా క్రీడాకారుడు గణేశ్, రాష్ట్ర అండర్-23 జట్టుకు అరుణ్‌కుమార్ ఎంపికవటం హర్షనీయమని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో బుధవారం బోయపల్లి సమీపంలో గల ఎండీసీఏ మైదానంలో ఇద్దరు క్రీడాకారులకు సన్మానం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 ఏండ్ల తర్వాత జిల్లా నుంచి రంజీకి క్రీడాకారుడు ఎంపికావడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్‌లో భారత జట్టుకు కూడా జిల్లా క్రీడాకారులు ఎంపికవ్వాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా క్రికెట్ అసోసియేషన్ సెక్రటరీ రాజశేఖర్‌ను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో జిల్లా క్రికెట్ సంఘం సెక్రటరీ రాజశేఖర్, ప్యాట్రన్ రాజేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు సురేశ్‌కుమార్, జాయింట్ సెక్రటరీ అశోక్, సభ్యులు గోపాల్‌కృష్ణ, అబ్దుల్లా, కృష్ణమూర్తి, మన్నాన్, వజహిత్, సీనియర్ క్రీడాకారులు అబిద్, శ్రీను పాల్గొన్నారు.

బీజేపీ నాయకులది విహారయాత్ర

- డీసీసీ అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి

మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి

మహబూబ్‌నగర్‌టౌన్, ఫిబ్రవరి 22: బీజేపీ నాయకులది సంకల్పయాత్ర కాదు.. విహారయాత్ర అని డీసీసీ అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వ అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు రోజుల్లో రెండు పథకాలు అమలు చేశామన్నారు. మరో వారం రోజుల్లో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రూ.500లకే సిలిండర్ ఇవ్వనున్నట్లు తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కాంగ్రెస్‌పై విమర్శలు చేస్తున్నారన్నారు. కేంద్ర మంత్రిగా ఉండి జిల్లాకు ఏంచేశారో చెప్పాలన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకురావడంలో విఫలమయ్యారని, జిల్లాకు మంజూరైన సైనిల్ స్కూల్ మధ్యప్రదేశ్ రాష్ట్రానికి తరలిపోయినా డీకే అరుణ ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు. ఈ సమావేశంలో మీడియా సెల్ కన్వీనర్ సీజే బెనహర్, నాయకులు సిరాజ్‌ఖాద్రీ, లక్ష్మణ్‌యాదవ్, అజ్మత్‌అలీ, అబ్దుల్‌హక్, సుభాశ్, బాలస్వామి పాల్గొన్నారు.

వైభవంగా విగ్రహాల ప్రతిష్ఠాపన

- హాజరైన మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

విగ్రహాల ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి

మక్తల్ టౌన్/కృష్ణ, ఫిబ్రవరి 22 : పట్టణంలోని 2వ వార్డు దండు గ్రామంలో నిర్మించిన పార్వతీ పరమేశ్వరస్వామి ఆలయంలో గురువారం విగ్రహాల ప్రతిష్ఠాపన వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేదపండితులు మంత్రోచ్ఛరణల మధ్య గణపతి, శివలింగం, భ్రమరాంబిక అమ్మవారు, నందీశ్వరుడు, ఆంజనేయస్వామి, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, నాగదేవతలు, తాయమ్మ అమ్మవార్ల విగ్రహాలను ప్రతిష్ఠించారు. అనంతరం నాభిశిల ప్రతిష్ఠాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా కృష్ణ మండలం కున్సి గ్రామంలో జైన మందిరంలో గురువారం పార్శ్వనాథ్ భగవాన్ విగ్రహా ప్రతిష్ఠాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ రాష్ట్రాలకు చెందిన జైన మత గురువులతోపాటు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి దంపతులు, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సభ్యులు అతిథులను ఘనంగా సన్మానించారు.

కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుంది

- మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



చెక్కును అందజేసిన మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

జడ్చర్లటౌన్, ఫిబ్రవరి 22 : నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు ఏళ్లపుడూ అండగా ఉంటానని జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. ఇటీవల బూరెడ్డిపల్లికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త హరికృష్ణ అలియాస్ రాకేశ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న హరికృష్ణ ప్రమాదవశాత్తు మృతి చెందడంతో పార్టీ ఇన్సూరెన్స్ కింద రూ.2లక్ష లు మంజూరు కాగా ఆ చెక్కును కార్యకర్త హరికృష్ణ తండ్రి గుండు చెన్నయ్యకు గురువారం జడ్చర్లలో మాజీ ఎమ్మెల్యే అందజేశారు. అంతకు ముందు మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు కౌన్సిలర్ ఉమాశంకర్‌గౌడ్ తండ్రి నర్సింహులుగౌడ్ మృతి చెంది న విషయాన్ని తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి గురువారం కౌన్సిలర్ ఉమాశంకర్‌గౌడ్ ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయనవెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రఘుపతిరెడ్డి, మాజీ సర్పంచులు రేణుక, ప్రణీల్‌చందర్, రామ్మోహన్, నాగిరెడ్డి, శ్రీకాంత్, శ్యాం, నర్సింహ, వెంకటేశ్, సత్తయ్య పాల్గొన్నారు.

క్రీడాకారుడికి సన్మానం

మాగనూరు, ఫిబ్రవరి 22: ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్రస్థాయి పారా అథ్లెటిక్స్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన కొలుపు గ్రామానికి చెందిన లింగప్పను గురువారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మక్తల్‌లో ఘనంగా సత్కరించినట్లు డీఎస్‌వో వెంకటేశ్ శెట్టి ప్రకటనలో తెలిపారు. లింగప్ప పారా అథ్లెటిక్స్ 100, 400 మీటర్ల పరుగు పందెం పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించి వచ్చే నెలలో జరగబోయే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు.

రూ.54.19కోట్లతో మున్సిపల్ బడ్జెట్

- ప్రవేశపెట్టిన మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్
- పట్టణాభివృద్ధిపై దృష్టి సారించండి
- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

బడ్జెట్ సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్‌టౌన్, ఫిబ్రవరి 22: మహబూబ్‌నగర్ మున్సిపల్ బడ్జెట్‌ను 2024-25 ను మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌కుమార్‌గౌడ్ రూ.54.19 కోట్లతో ప్రవేశపెట్టారు. గురువారం మున్సిపల్ సమావేశ మందిరంలో జరిగిన బడ్జెట్ సమావేశానికి మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. బడ్జెట్‌కు సభ్యులంతా ఆమోదం తెలిపారు. 2023-24 సంవత్సరానికి మిగులు బడ్జెట్ రూ.3కోట్ల 57లక్షలుగా చూపారు. మిగులు బడ్జెట్ కలుపుకొని రూ.57.76కోట్ల అంచనాతో బడ్జెట్ తయారు చేశారు. ఇందులో రూ.28.40కోట్లు పన్నులలో వస్తాయని, పన్నేతర రాబడి రూ.25.78కోట్లుగా చూపారు.

అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి కృషి..

మహబూబ్‌నగర్ పట్టణాభివృద్ధిపై దృష్టి సారించాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బడ్జెట్ సమావేశంలో మాట్లాడుతూ అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణానికి ప్రతిపాదనలు ఇప్పటికే పంపామన్నారు. వీలైనంత త్వరగా చైర్మన్, వైస్ చైర్మన్ కౌన్సిల్ సభ్యులను తీసుకొని కేంద్ర అర్బన్ డెవలప్‌మెంట్ మంత్రిని కలిసి నిధులు తెచ్చేందుకు కృషి చేస్తామన్నారు. మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి సహకారంతో పట్టణాభివృద్ధికి కృషి చేస్తామన్నారు. పలువార్డుల్లో తాగునీరు, వీధికుక్కల సమస్య, విద్యుద్ధీపాలు, వాటర్‌పైప్‌లైన్ సమస్యలను వివరించారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్‌అహ్మద్, మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

ధన్వాడ మండలాన్ని అభివృద్ధి చేస్తా

- పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి

ధన్వాడ, ఫిబ్రవరి 22 : ధన్వాడ మండలాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తానని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి అన్నారు. మండల కేంద్రంలో రూ.22లక్షల వ్యయంతో నిర్మించిన మినీ మార్కెట్ యార్డును గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో పేట, కొడంగల్ ఎత్తిపోతల పథకం ద్వారా నారాయణపేట నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి సాగునీరు అందిస్తామన్నారు.

కార్యక్రమంలో ఎంపీడీవో సాయిప్రకాశ్, తాసీల్దార్ సింధూజ, ఎంపీటీసీ గోవర్ధన్‌గౌడ్, పంచాయతీ కార్యదర్శి బాలస్వామి, ఎంపీవో వెంకటేశ్వర్‌రెడ్డి, నాయకులు నరహరి, సుధాకర్‌రెడ్డి, రాఘవేందర్ రెడ్డి, రాంచంద్రయ్య, శివరాములు, నరేందర్ గౌడ్, నారాయణ స్వామి, రాములు, దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మినీ మార్కెట్ యార్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చిట్టెం పర్ణికారెడ్డి

అక్రమాలకు పాల్పడితే చర్యలు

- కలెక్టర్ కోయ శ్రీహర్ష

మాగనూరు, ఫిబ్రవరి 22: ఇసుక రవాణాలో అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని కలెక్టర్ కోయ శ్రీహర్ష రెవెన్యూ సిబ్బందిని హెచ్చరించారు. గురువారం ఆయన మాగనూరు కృష్ణ మండలాల్లో పర్యటించారు. ముందుగా మాగనూరు తాసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి మండలంలో ఇసుక కోసం ఆన్‌లైన్‌లో ఎంత మంది బుక్ చేసుకున్నారని ఆర్ఐ శ్రీశైలంను అడిగి తెలుసుకున్నారు. సీసీ రోడ్ల నిర్మాణం కోసం ఇసుక ఇసుక తరలింపులో తగు జాగ్రత్తలు తీసుకోవాలని, అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం కృష్ణ మండల తాసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ధరణిలో ఉన్న సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. ఇసుక కావాల్సిన వారు ఆన్‌లైన్‌లో మన ఇసుక మన వాహనం ద్వారా బుక్ చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాగనూరు, కృష్ణ తాసీల్దార్లు, ఆర్ఐలు పాల్గొన్నారు.

ఇసుక రీచ్‌ల ప్రారంభం

మాగనూరు మండలం వర్కూర్ గ్రామంలో ఇసుక రీచ్‌ను గురువారం ప్రారంభించినట్లు తాసీల్దార్ సతీశ్ కుమార్ ప్రకటన తెలిపారు. మన ఇసుక మన వాహనం ద్వారా ఇసుకను ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్నవారికి ఇక్కడి నుంచి ఇసుక సరఫరా అవుతుందన్నారు.

భయాందోళనలో హాస్టల్ విద్యార్థులు

మూసాపేట, ఫిబ్రవరి 22: మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్‌లో విద్యార్థులు భయాందోళనకు గురయ్యారు. బుధవారం రాత్రంతా నిద్రలేకుండా గడిపారు. ఈ విషయమై పలువురు విద్యార్థులు తెలిపిన సమాచారం.. బుధవారం రాత్రి హాస్టల్‌లో ఉన్న ముగ్గురు విద్యార్థులు రాత్రి 9:30 గంటల సమయంలో హాస్టల్ కాంపౌండ్‌లో మూత్రవిసర్జనకు రాగా, కాంపౌండ్ పక్కనే ఉన్న గేటు వద్ద నలుగురు గుర్తు తెలియని వ్యక్తులు (ఇద్దరు మగ, మరో ఇద్దరు ఆడ) నిలబడి, పిలిచారని తెలిపారు. దీంతో భయపడిన పిల్లలు కంగారు పడి హాస్టల్‌లోకి వెళ్లి తోటివిద్యార్థులకు విషయం తెలిపారు. వీరు హాస్టల్‌కు కొద్ది దూరంలో ఉంటున్న ఓ వ్యక్తికి సమాచారం ఇచ్చారు. వారు 100కు ఫోన్ చేయగా స్థానిక ఎస్సై సుజాత వచ్చారు. హాస్టల్‌లో సీసీ కెమెరాలు ఉన్నా, కరెంట్ కనెక్షన్ లేక పని చేయడంలేదని, వార్డెన్ తారాబాయి, వాచ్‌మెన్లు వెంకట్రాములు, ఎట్టయ్య రాత్రివేళ హాస్టల్‌లో ఉండటంలేదని విద్యార్థులు తెలిపారు. విషయం తెలియడంతో సీసీ కెమెరాలకు సోషల్ వెల్ఫేర్ అధికారి పాండు విద్యుత్ కనెక్షన్ ఇప్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ హాస్టళ్ల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని గ్రామస్తులు పోలీసులను కోరారు. విధులకు గైర్హాజరైన అధికారులపై, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

శేషవాహనంపై నారసింహుడు

మరికల్, ఫిబ్రవరి 22 : మండలంలోని ఎక్లాస్‌పూర్ స్టేజీ వద్ద వెలసిన లక్ష్మీనర్సింహాస్వామి ఉత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారిని శేషవాహనంపై ఊరేగించారు. భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.

'కేసీఆర్ పాలనలోనే ఆలయాల అభివృద్ధి చెందాయి'

పూజలు చేస్తున్న ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రి లక్ష్మారెడ్డి

నవాబ్‌పేట, ఫిబ్రవరి 22: మండలంలోని హజిలాపూర్ పంచాయతీ పరిధిలోని వీర్‌శెట్టిపల్లిలో బుధవారం నూతన ఆంజనేయస్వామి ఆలయ ప్రారంభోత్సవం, బొడ్రాయి, ధ్వజస్తంభ, నాగుల విగ్రహాల ప్రతిష్ఠ ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి గురువాం ఎం పీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, మాజీ మంత్రి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో నే దేవాలయాలు అభివృద్ధి చెందాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రవీందర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్ నర్సింహులు, మండల కోఆప్షన్ సభ్యులు తాహేర్, బీఆర్ఎస్ నాయకులు మధుసూదన్‌రెడ్డి, గండు చెన్నయ్య, ప్రతాప్, వినోద్‌రావు, గోపాల్‌గౌడ్, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

నీటి వినియోగానికి మీటర్లు ఏర్పాటు

- అవసరం వరకే భూగర్భ జలాలు వినియోగించాలి
- వ్యాపార, వాణిజ్య అవసరాలకు సెస్ అమలు
- త్వరలోనే డిజిటల్ ఫ్లో మీటర్ ఏర్పాటు
- అదనపు కలెక్టర్ మోహన్‌రావు

మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 22: జిల్లాలో భూగర్భ జలాల వినియోగానికి మీటర్లు ఏర్పాటు చేయనున్నట్లు రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు తెలిపారు. భూగర్భ జలాలను వినియోగించే పరిశ్రమలు, వాహన సర్వీసింగ్ సెంటర్లు, వాటర్ ప్లాంట్ల యజమానులు ప్రభుత్వ నీటిపారుదల కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ శాఖ ద్వారా నేషన్ గ్రీన్ ట్రిబ్యునల్ మార్గదర్శకాలను అనుసరించాలని చెప్పారు. గురువారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో భూగర్భజల శాఖ అధికారులు, జిల్లాస్థాయి విజిలెన్స్ కమిటీ సభ్యులతో ప్రభుత్వ నిబంధనలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. భూగర్భజలాల వినియోగంలో జీవో నెంబర్ 15 నిబంధనలను తప్పకుండా పాటించాలని ఆదేశించారు. కమర్షియల్ బోర్లకు మీటర్లు తప్పకుండా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర నీరు, భూమి, చెట్ల నష్టం (వాల్టా చట్టం), 2002లోని సెక్షన్ 4591) కింద జారీ చేయబడిన తెలంగాణ రాష్ట్ర నీరు, భూమి చెట్ల ని యమాలు 2004లోని నియమాలు 20, 26 ద్వారా ప్రభుత్వం నిబంధనలు జారీ చేసిందన్నారు. ఈ విషయమై గ్రామాల్లో, పట్టణాల్లో వాటర్ ప్లాంట్లు, బోర్ల యజమానులు నిబంధనలు పాటించేలా భూగర్భ జలవనరుల శా ఖ అధికారులు అవగాహన కల్పించాలని చె ప్పారు. అలాగే పరిశ్రమలు, రైస్‌మిల్లులు, వా టర్ సర్వీస్ సెంటర్లు వాడే నీళ్లపై సెస్ వసూలు చేసేందుకు నోటీసులను జారీ చేస్తామన్నారు.

రెన్యువల్ తప్పనిసరి..

నీటి ప్లాంట్లు, పరిశ్రమలు మైనింగ్ ప్రాజెక్టులు, రైస్ మిల్లులు, హోటళ్లు, రిసార్ట్స్, అపార్ట్‌మెంట్లు, తదితర వాణిజ్య అవసరాలకు వినియోగిస్తే రుసుము చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. నీటి ప్లాంట్లకు మూడేండ్లు, మైనింగ్ ప్రాజెక్టులకు 2, అపార్ట్‌మెంట్ల వారికి ఐదేండ్లకు అనుమతిస్తారని, తర్వాత రెన్యువల్ చేసుకోవాల్సి ఉంటుందని తెలిపారు. అపార్ట్‌మెంట్లలో నీటిని వినియోగించే బోర్లకు రూ.10వేలు, నీటి ప్లాంట్లకు రూ.14,500, మైనింగ్ ప్రాజెక్టుకు రూ.లక్ష, పరిశ్రమలకు రూ.14,500, శిక్షణ కేంద్రాలకు రూ.10వేల చొప్పున ప్రభుత్వానికి రుసుము చెల్లించాలని పేర్కొన్నారు. ప్రతి నీటి ప్లాంట్ వద్ద ఇంకుడు గుంతను తప్పనిసరిగా నిర్మించాలని, లేనిపక్షంలో రూ.5వేల జరిమానా విధించనున్నట్లు తెలిపారు. కలుషిత నీటిని బయటికి మురుగు కాలువల్లోకి వదలరాదని, ఈ నిబంధనలను పాటించకపోతే రూ.10వేల జరిమానా విధించనున్నట్లు తెలిపారు. రోజు ఒక బోరు నుంచి ఎంత నీటిని వినియోగించుకున్నామో దానిని లాగ్ బుక్‌లో నమోదు చేయకపోతే, వాటర్ ట్యాంకర్లకు రిజిస్ట్రేషన్ చేయకపోయినా రూ.5 వేల జరిమానా విధిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు, డీఆర్‌డీవో నర్సింహులు, భూగర్భజల శాఖ డీడీ రాజేంద్రకుమార్, పరిశ్రమల శాఖ జీఎం బాబురావు, రాజాపూర్, బాలానగర్, తాసీల్దార్లు అధికారులు ఉన్నారు.

మాతృమరణాలను అరికట్టాలి

సమావేశంలో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో

నారాయణపేట టౌన్, ఫిబ్రవరి 22: మాతృమరణాలు అరికట్టేలా వైద్యాధికారులు తగిన చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌వో డాక్టర్ సౌభాగ్యలక్ష్మి అన్నారు. గురువారం పట్టణంలోని డీఎంహెచ్‌వో కార్యాలయంలో మాతృమరణాలు సంభవించిన పీహెచ్‌సీల వైద్యాధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. సందర్భంగా మాతృమరణాలు సంభవించడానికి గల కారణాలు, స్థితిగతులు, వైద్య పరమైన రికార్డులపై సమీక్షించారు. అనంతరం మాతృమరణాలు అరికట్టేందుకు తీసుకుకోవాల్సిన చర్యలు, జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో పీవో ఎంహెచ్ఎన్ డాక్టర్ శైలజ, ఎంపీహెచ్ఈవో గోవిందరాజు, కోటకొండ, మద్దూర్, కర్నె, ఊట్కూర్ యూపీహెచ్‌సీ వైద్యాధికారులు, సూపర్‌వైజర్లు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, మృతుల కుటుంబ సభ్యులు ఉన్నారు.

రేషన్ డీలర్‌పై కేసు నమోదు

భూత్పూర్, ఫిబ్రవరి 22: మండలంలోని కరివెన గ్రామంలోని రేషన్ షాపును గురువారం ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి ఆదిత్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఎలక్ట్రానిక్ మిషన్‌లో పరిశీలిస్తే బియ్యం 94క్వింటాళ్ల 96కిలోలు తక్కువ స్టాక్ ఉండడంతో, డీలర్ రామకృష్ణపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

పీడీఎస్ బియ్యం పట్టివేత

మరికల్, ఫిబ్రవరి 22: మండలంలోని పూసల్‌పాడ్ నుంచి కర్ణాటకకు తరలిస్తున్న 31 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్సై మురళి తెలిపారు. ఎస్సై కథనం మేరకు గురువారం పూసల్‌పాడు గ్రామం నుంచి అశోక్ లేలాండ్ వాహనంలో పీడీఎస్ బియ్యాన్ని కర్ణాటక రాష్ట్రానికి తరలిస్తున్నారనే సమాచారంతో రాకొండ స్టేజీ వద్ద టాస్క్‌ఫోర్స్ పోలీసులు వాహనాన్ని తనిఖీ చేసి 31 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. పట్టుబడ్డ బియ్యాన్ని ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ కళాప్ప పంచానామా చేసి కిష్టప్పపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

మరికల్ మండలం పుసల్‌పాడ్ గ్రామం నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న ట్రక్టర్‌ను టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకొని ట్రాక్టర్ డ్రైవర్ పాలెం రఘుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై మురళి తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

లక్ష్యంతో ముందుకు సాగాలి

నారాయణపేట, ఫిబ్రవరి 22: క్రీడాకారులు లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానిని సాధించే దిశగా ముందుకు సాగాలని అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ అన్నారు. గురువారం పట్టణంలోని మినీ స్టేడియంలో జిల్లా స్థాయి అండర్ 14,16,18,20 మెన్ అండ్ ఉమెన్ 400 మీటర్ల రన్నింగ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పోటీల్లో ఎంపికైన క్రీడాకారులు ఈనెల 25న హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో ఖేలో ఇండియా అథ్లెటిక్స్ కోచ్ హరికాదేవి, ఫుట్‌బాల్ కోచ్ శ్రీలత, పీఈటీలు అక్తర్‌పాషా, వేణుగోపాల్ ఉన్నారు.

జిల్లా జట్టుకు అభినందన

మహబూబ్‌నగర్‌టౌన్, ఫిబ్రవరి 22: సూర్యాపేట జిల్లాలో ఈనెల 16 నుంచి 19 వ తేదీ వరకు నిర్వహించిన రాష్ట్రస్థాయి సబ్‌జూనియర్ కబడ్డీ టోర్నీలో జిల్లా బాలుర జట్టు మూడోస్థానంలో నిలిచింది. గురువారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కబడ్డీ సంఘం జిల్లా అధ్యక్షుడు శాంతికుమార్ అభినందించారు. ప్రతిభ గల క్రీడాకారులకు అన్నివిధాలా అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో కబడ్డీ సంఘం జిల్లా కార్యదర్శి కురుమూర్తి, చైర్మన్ కేబీ శ్రీనివాసులు, రాజవర్ధన్‌రెడ్డి, కోచ్‌లు మల్లేశ్, గణేశ్ పాల్గొన్నారు.

సీసీ కెమెరాలపై అవగాహన

మక్తల్ టౌన్, ఫిబ్రవరి 22: మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం పోలీసు శాఖ ఆధ్వర్యంలో సీసీ కెమెరాల ఉపయోగం, సైబర్‌నేరాలు, మత్తుపదార్థాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై భాగ్యలక్ష్మీరెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు.

మన్యంకొండలో సూర్యవాహన సేవ

పాలమూరు, ఫిబ్రవరి 22: మహబూబ్‌నగర్ రూరల్ మండలం మన్యంకొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం సూర్యవాహన సేవ ఘనంగా నిర్వహించారు. స్వామివారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మధుసూదన్‌కుమార్, ఈవో శ్రీనివాసరాజు, కమిటీ సభ్యులు ఉన్నారు.

శ్రీవారికి సూర్యవాహన సేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న అర్చకులు, సిబ్బంది

రైలు కిందపడి వ్యక్తి ఆత్మహత్య

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ, ఫిబ్రవరి 22: రైలు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి(45) ఆత్మహత్యకు పాల్పడ్డారని మహబూబ్‌నగర్ రైల్వే ఎస్సై సయ్యద్ అక్బర్‌పాషా తెలిపారు. పట్టణంలోని కాటన్‌మిల్లు సమీపంలో గురువారం తెల్లవారు జామున ఈ ఘటన చోటుచేసుకున్నదని, విషయం తెలియడంతో రైల్వే అధికారులు రైల్వే ఎస్సైకి తెలియజేశారు. ఈ మేరకు వారు ఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించగా శరీరం గుర్తించలేని విధంగా మారిందని, దీంతో మృతదేహాన్ని ప్రభుత్వ దవాఖాన మార్చురీకి తరలించి భద్రపరిచామన్నారు. కావాల్సిన వారు రైల్వే పోలీసు మహబూబ్‌నగర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

ట్రాక్టర్ బోల్తాపడి వ్యక్తి దుర్మరణం

కోయిలకొండ, ఫిబ్రవరి 22 : మండలంలోని గార్లపాడ్ -కేశ్వాపూర్ రోడ్డు వద్ద గురువారం ట్రాక్టర్ బోల్తా పడి ఓ వ్యక్తి అక్కడిక్కడే దుర్మరణం చెందాడని ఎస్సై రాఘవేందర్ తెలిపారు. జిల్లా కేంద్రం నుంచి గార్లపాడ్-కేశ్వాపూర్ మీదుగా మనికొండకు వెళ్తున్న ట్రాక్టర్ మలుపుల వద్ద అదుపు తప్పి బోల్తాపడింది. ట్రాలీలో కూర్చున్న గంజి శ్రీనివాసులు (38) ట్రాలీ కింద కూరుకుపోయి అక్కడిక్కడే మృతి చెందాడు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై వెల్లడించారు.

వైద్యుడు ఆకస్మిక మృతి

మహబూబ్‌నగర్ మెట్టుగడ్డ